# ఖలీల్ జిబ్రాన్ రచనలు



## ద వాండరర్
The Wanderer

## ద శాండ్ అండ్ ఫోమ్
The Sand and Foam

## ద మాడ్‌మాన్
The Madman

## ద ఫోర్‌రన్నర్
The Forerunner

అనువాదం : కె.బి.గోపాలం

Creative Links
PUBLICATIONS




ద వాండరర్

13 - 75

శాండ్ అండ్ ఫోమ్

79 - 124

ద మాడ్‌మాన్

129 - 172

ద ఫోర్‌రన్నర్

177 - 216

# వాండరర్

ఒక దుప్పటీ, చేతికర్రా మాత్రమే ఉన్న ఆ మనిషిని నేను నాలుగు దారులు కలిసేచోట కలిసాను. ఒకరికొకరం నమస్కారం చేసుకున్నాము. 'మా యింటికి రండి. ఆతిథ్యం స్వీకరించండి' అన్నాను నేను.

అతను వచ్చాడు.

నా భార్యా పిల్లలు ఇంటి ముందే కనిపించారు. అతను వారిని చూచి చిరునవ్వాడు. అతను రావడం వాళ్లందరికీ బాగనిపించింది.

అంతా కలిసి బల్ల ముందు కూచున్నాము. మాకందరికీ సంతోషంగా ఉంది. ఎందుకంటే అతనిలో నిశ్శబ్దం, రహస్యమయతత్వం ఉన్నాయి మరి.

భోజనం తర్వాత అందరమూ నెగడు ముందు చేరాము. నేనతడిని తన ప్రయాణాల గురించి అడిగాను.

అతను ఆ రాత్రీ, మరురోజూ మాకెన్నో కథలు చెప్పాడు. అతని బతుకులోని చేదుతనం వల్ల నాకిప్పుడీ భావం కలిగింది. అతను మాత్రం దయగల మనిషే. ఆ కథలన్నీ అతని దారిలోని దుమ్మూ, ఓపికలేనని నాకనిపిస్తుంది.

మూడురోజుల తర్వాత అతను వెళ్లిపోయాడు. బంధువెవరో వెళ్లిపోయినట్టు అనిపించలేదు మాకు. మాలోని ఒక మనిషి బయట తోటలో ఉన్నాడు, ఇంకా లోనికి రాలేదు అన్నట్లుంది.

# ప్రేమపాట

**క**వి ఒక ప్రణయగీతం రాశాడు. అది చాలా బాగుంది. కవి దాని నకళ్లు తీసి, మిత్రులకూ, తెలిసినవాళ్లకూ, ఆడా మగా అందరికీ పంపించాడు. కొండలకు ఆవల ఉండే ఒక అమ్మాయికి కూడా. ఆమెనతడు ఒకేసారి కలిసాడు అంతకు ముందు.

ఇక, ఒకటి రెండు రోజుల్లోనే, ఆ అమ్మాయి ఉత్తరం తీసుకుని ఒక దూత వచ్చాడు. 'నీవు నాకు రాసిన ప్రేమగీతం నాలోని లోతులను తాకింది. నీవు వచ్చి, నా అమ్మా నాన్నలను కలువు. నిశ్చితార్థానికి ఏర్పాట్లు చేసుకుందాం! అని రాసి ఉంది ఆ ఉత్తరంలో.

కవి ఆ ఉత్తరానికి జవాబు రాశాడు. అందులో ఆమెతో, 'నా మిత్రమా, అది కవి మనసులో పుట్టిన ప్రేమపాట మాత్రమే. ప్రతి పురుషుడు, ప్రతి స్త్రీతో పాడే పాట!' అది అని రాశాడు.

ఆమె మళ్లీ జవాబు రాసింది. 'మనసు విప్పని అబద్ధాల పుట్టా, ఈనాటినుంచి నేను పోయేరోజు దాకా అందరు కవులనూ అసహ్యించుకుంటాను. అదీ నీ కారణంగా!' అని.

# తాపసి – మృగాలు

పచ్చని కొండలలో ఒకప్పుడొక తాపసి ఉండేవాడు. అతను పరిశుద్ధ మానసుడు. భూమి మీది జంతువులన్నీ, ఆకాశంలో పక్షులన్నీ జంటలుగా ఆయన వద్దకు వచ్చేవి. ఆయన వాటితో మాట్లాడేవాడు. అవి ఆయనను ఆనందంగా వినేవి, దగ్గరగా వచ్చేవి, రాత్రయినా వెళ్లేవి కాదు. అప్పుడాయన వాటిని గాలికీ, అడవికీ అప్పగించి ఆశీర్వాదాలతో పంపించేవాడు.

ఒక సాయంత్రం ఆయన ప్రేమ గురించి మాట్లాడుతుంటే, ఒక చిరుత తన తల ఎత్తి, తాపసితో, 'మాకు ప్రేమ గురించి చెపుతున్నారు. మరి మీ జోడు ఏదీ?' అని అడిగింది.

తాపసి, 'నాకు తోడు లేదు!' అన్నాడు.

జంతువులూ, మృగాలు అన్నీ విస్తు పోయినయి.

'తనకు ప్రేమంటే ఏమిటో తెలియకుండా ఈయన మనకెట్లా చెప్పగలుగుతాడు?' అని ప్రశ్నించుకున్నాయి. అవన్నీ అసంతృప్తిగా తమ దారిని పోయాయి.

ఆ రాత్రి తాపసి తన చాప మీద నేలకు ముఖం చేసి పడుకున్నాడు. అతను చాలా దీనంగా ఏడ్చాడు. గుండెలు బాదుకున్నాడు.

- నేను నిరంతంరం ఈ తీరాల మీద నడుస్తున్నాను
  ఇసుక నురగల మధ్యన
  అలలు పోటెత్తి నా అడుగుజాడలను తుడిపేస్తాయి.
  ఇక గాలి ఈ నురగను ఊదేస్తుంది.
  కానీ, ఈ సముద్రం ఈ తీరం మాత్రం ఉండిపోతాయి.
  కలకాలమూనూ.

- ఒకప్పుడు నా చేతిని తుహినజలంతో నింపుకున్నాను.
  చెయ్యి తెరిస్తే ఆశ్చర్యం, నీరంతా ఒక పురుగయింది.
  ఇక మరో సారి నేను నా చేతిని మూసి తెరిచాను, చూస్తే అందులో ఒక పక్షి ఉంది.
  ఇక మరో సారి నేను నా చేతిని మూసి తెరిచాను, ఆ ఖాళీలో ఒక మనిషి ఏడుపుముఖంతో నిలుచున్నాడు, పైకి చూస్తూ. ఇక మరో సారి నేను నా చేతిని మూశాను, దాన్ని తెరిచినప్పుడు అందులో నీరు తప్ప మరేమీలేదు.
  కానీ అంతులేని మాధుర్యంగల పాటవినబడింది.

- నిన్ననేగదా నన్నునేను, జీవనగోళంలో లయలేకుండా కదులుతున్న శకలం అనుకున్నాను.

  ఇప్పుడు నాకు నేనే ఆ గోళాన్నని తెలుసు. జీవమంతా లయబద్ధ శకలాలుగా నాలోనే కదులుతుందనీ తెలుసు.

- వాళ్లంతా మెలుకువగా ఉన్నప్పుడు నాతో చెపుతారు, నీవు, నీవుంటున్న ప్రపంచం, అంతులేని సముద్రపు అంతులేని తీరం మీద ఒక్క ఇసుకరేణువు మాత్రమేనని.

  ఇక నేను నా కలలో వారికి చెపుతాను, నేనే అంతులేని సముద్రాన్నని, ఈ ప్రపంచాలన్నీ నా తీరం మీద ఇసుకరేణువులు మాత్రమేననీ.

- నేనొక్కసారి మాత్రమే అవాక్కయ్యాను. ఒక మనిషి నన్ను నీవెవరు అని అడిగినప్పుడు.

- దేవుని మొదటి ఆలోచన ఒక దేవదూత.

  దేవుని మొదటి పలుకు ఒక మనిషి.

- మనమంతా, వేలవేల సంవత్సరాల క్రితం, సముద్రం, గాలీ, అడవి మనకు మాటలు నేర్పక ముందు, కొట్టుమిట్టాడుతూ, తిరుగాడుతూ, కోరికలు గల జీవులుగా ఉన్నాం.

  ఇక మనం ఇప్పుడు, మనలోని దినాల పాతదనాన్ని, నిన్నటి మాటలతో ఎట్లా తెలుపగలుగుతాం

- స్ఫింక్స్ ఒకేసారి మాటాడింది, స్ఫింక్స్ అన్నదిగదా, ఒక్క ఇసుకరేణువే ఎడారి, ఇక ఎడారి అంటే ఒక్క ఇసుకరేణువు

మాత్రమే, ఇక ఇప్పుడు మనం మళ్లా మౌనంగా ఉందాం అని. నేను స్ఫింక్స్ మాటలు విన్నాను, కానీ నాకు అర్థంకాలేదు.

- నేనొకసారి ఒక స్త్రీ ముఖం చూచాను, ఇంకా పుట్టని ఆమె పిల్లలను అందరినీ చూచాను.

  ఒక స్త్రీ నా ముఖం చూచింది. ఆమెకు ఆమె పుట్టకన్నా ముందే పోయిన నా పూర్వీకులంతా తెలిసిపోయారు.

- ఇక నన్ను నేను సంపూర్ణుడునుగా చేసుకుంటాను. కానీ దాని మీద బుద్ధి జీవులు కాపురముంటున్న గ్రహంగా మారకుండా నేనాపని చేసేది ఎట్లా?

  ప్రతి మనిషి గమ్యం ఇదే కాదా?

- ఒక ఇసుక రేణువు చుట్టూ బాధ నిర్మించిన ఆలయమే ఒక ముత్యం.

  ఏ కోరికలు మన దేహాలను నిర్మించాయి, ఏ రేణువుల మీద?

- దేవుడు నన్ను ఒక రాయిగా ఈ వింత సరస్సులోకి విసిరినప్పుడు దాని ఉపరితలంలో అంతలేని వలయాలు సృష్టించి నేను చికాకు పరిచాను.

  కానీ నేను లోతులకు చేరిన తరువాత చాలా స్థిరంగా ఉండి పోయాను.

- నాకు నిశ్శబ్దాన్ని ఇవ్వండి నేనిక రాత్రి సంగతి చూస్తాను.

- నా ఆత్మ ఇక నా శరీరం ఒక దాన్నొకటి ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నప్పుడు నాకు రెండవ జన్మ కలిగింది.

# పిచ్చి మనిషి

నువ్వు నన్ను పిచ్చివాడు ఎలాగయ్యావు అని కదూ అడుగుతావు. చెపుతా విను. ఒకనాడు అంటే చాలా మంది దేవతలు పుట్టని రోజుల్లో నేను లోతయిన నిద్ర నుంచి మేల్కొన్నాను. నా ముఖం ముసుగులన్నీ దొంగిలించారని అర్థం చేసుకున్నాను. ఏడు జీవితాలలో ఏడు ముసుగులు సిద్ధం చేసి నేను తొడుక్కున్నాను మరి. ఇప్పుడిక ఏ ముసుగూ లేకుండా 'దొంగలు.. దొంగలు..' అంటూ అరుస్తూ రద్దీ వీధులలో పరుగులు తీశాను.

ఆడ, మగ అందరూ నన్ను చూచి నవ్వారు. కొందరు భయపడి ఇళ్లలోకి పారిపోయారు.

నేను అంగడి బజారుకు చేరుకున్నాను. అక్కడ ఒక ఇంటికప్పు మీద నిలబడ్డ ఒక యువకుడు నన్ను చూచి 'అతను పిచ్చివాడు' అంటూ అరిచాడు. నేను అతగాడిని చూడడానికి ముఖం పైకెత్తాను. మొట్టమొదటిసారిగా సూర్యుడు ముసుగులేని నా ముఖాన్ని ముద్దుపెట్టుకున్నాడు. ఇక నా ఆత్మ సూర్యునిమీద ప్రేమతో కాలిపోసాగింది. నాకిక ముఖం ముసుగు అవసరం లేదు. మత్తులో పడినట్టు నేను 'భలే దొంగలు నా ముసుగులు దొంగిలించిన వాళ్లు భలే దొంగలు' అంటూ అరిచాను.

అదిగో అలా నేను పిచ్చిమనిషిని అయ్యాను.

నా పిచ్చిలో నాకు స్వతంత్రమూ, భద్రత రెండూ కనిపించాయి. ఒంటరితనమనే స్వతంత్రం. అందరికీ అర్థంకావడమనేది భద్రత. మనల్ని అర్థం చేసుకున్న వాళ్లు మనలో దేన్నో ఒకదాన్ని బానిసగా చేసుకుంటాడు.

అయితే నా భద్రత గురించి నేను మరీ గర్వపడకూడదు. జైల్లో ఉన్న ఒక దొంగకూడా మరో దొంగనుంచి భద్రంగా ఉన్నట్టే కదా!

# నిద్రలో నడక

నేను పుట్టిన ఆ పట్టణంలో ఒక ఆవిడ, ఆమె కూతురు బతికేవారు. వాళ్లు నిద్రలో నడుస్తారు.

ఒక రాత్రి నిశ్శబ్దం ప్రపంచాన్ని అవరించి ఉండగా ఆవిడ ఆమె కూతురు నడుస్తూ, నిద్రలోనే మంచుకప్పిన వారి తోటలో కలుసుకున్నారు.

తల్లి మాట్లాడింది. 'ఆహా, చివరకు నా శత్రువా! నీవల్ల నా యువత నాశనమయింది. నా బతుకు శిథిలాలమీద నీ జీవనభవనం కట్టుకున్నావు. నిన్ను చంపగలిగితేనా!' అన్నది ఆమె.

ఇక బిడ్డ మాట్లాడింది. 'చీదర ఆడదానా, స్వార్థంగల ముసలిదానా, నాకూ నా స్వతంత్ర వ్యక్తిత్వానికి మధ్యన అడ్డువస్తావు కదా. రంగువెలిసిన నీ బ్రతుకుకు నా బతుకు ప్రతిధ్వని కావాలని ఎవరన్నారు! నీవు ఛస్తే పోతుంది గదా' అన్నది బిడ్డ.

ఆ క్షణాన కాకి కూసింది. వాళ్లిద్దరూ మెలుకువలోకి వచ్చారు. 'అయ్యో నీవా బిడ్డా' అన్నది తల్లి.

'అవునమ్మా, నేనే' అన్నది కూతురు ఆప్యాయంగా.

# తెలివిగల రాజు

ఒకానొకప్పుడు సుదూర నగరం వీరానిలో ఒక రాజు రాజ్యమేలాడు. అతను బలంగలవాడు. తెలివిగలవాడు. అతని బలాన్ని చూచి అందరూ భయపడ్డారు. తెలివిని చూచి అందరూ ప్రేమించారు.

ఇప్పుడిక ఆ నగరం నడిబొడ్డున ఒక బావి ఉంది. అందులో నీరు చల్లనిది. స్ఫటికాల్లాగా శుభ్రమైంది. ఊళ్లో వాళ్లంతా ఆ నీళ్లే తాగుతారు. రాజుగారు, సభాసదులు అందరూ అవే నీళ్లు తాగుతారు. మరి ఆ ఊళ్లో మరో బావిలేదాయె.

ఒకానొక రాత్రి అందరూ నిద్రలో ఉండగా, ఒక మంత్రగత్తె నగరంలో ప్రవేశించింది. బావిలోకి ఏడు చుక్కలు వింత ద్రవాన్ని పోసింది. 'ఇక ఈ గంట నుంచి ఈ నీళ్లు తాగినవాళ్లంతా పిచ్చివాళ్లవుతారు' అన్నది.

మరునాటి ఉదయాన ఊళ్లోవాళ్లంతా, ఒక్క రాజు, ఆయన మంత్రి తప్ప, నీళ్లు తాగారు. మంత్రగత్తె చెప్పినట్టే పిచ్చివాళ్లయ్యారు.

ఇక ఆ రోజంతా ప్రజలు ఇరుకు వీధుల్లో, అంగడి బజారుల్లో ఒకరికొకరు గుసగుసగా చెప్పుకోవడం తప్ప మరో పనిలేదు. 'రాజుకు పిచ్చి. రాజుగారు, ఆయన మంత్రి తెలివిని పోగొట్టుకున్నారు. ఇటువంటి పిచ్చిరాజు పాలనలో ఉండ లేము. అతడిని తొలగించక తప్పదు' అన్నారు.

ఆ సాయంత్రం రాజుగారు ఒక బంగారు గిన్నెలో బావినుంచి నీరు తెమ్మన్నారు. నీరు వచ్చింది. తాము తాగారు, కొంత మంత్రిగారికీ అందించారు.

ఇక సుదూర నగరం వీరానిలో ప్రజల్లో ఆనందం సంతోషం వెల్లివిరిసింది. అక్కడి రాజు, ఆయన మంత్రి మళ్లీ తెలివిగల వాళ్లయ్యారు మరి.

# ద ఫోర్‌రన్నర్

నీకు నీవే అగ్రగామివి. నీవు కట్టిన గోపురాలు నీ మహత్తర ఆత్మకు పునాదులు తప్ప మరొకటి కాదు. ఆ ఆత్మ కూడా పునాది అవుతుంది.

ఇక నేను కూడా నాకు అగ్రగామినే ఉదయాన నా ముందుసాగిన నిడుపాటి నీడ మధ్యాహ్నానికి నా అడుగుల కిందకు వస్తుంది. అయినా మరొక సూర్యోదయం నా ముందు మరొక నీడను పరుస్తుంది. అది కూడా మరొక మధ్యాహ్నాన నా కాళ్ల కిందకు చేరుతుంది.

మనం ఎప్పుడూ మనకు అగ్రగాములుగా ఉన్నాము. ఎప్పుడూ అలాగే ఉండి పోతాము. మనం సేకరించినదంతా, సేకరించబోయేదంతా ఇంకా దున్నని క్షేత్రాలకు బీజాలు తప్ప మరొకటి కాదు. మనమే పొలాలము. మనమే దున్నే వారము. మనమే సేకర్తలము, మనమే సేకరింపబడతాము.

నీవు తుహినబిందువులో కోరికగా సంచరిస్తున్నప్పుడు నేనూ అక్కడే కోరికగా తిరుగుతున్నాను. మనం ఒకరిని ఒకరు వెతికాము. ఆ ఆతురతలోనుంచి కలలు పుట్టుకవచ్చాయి. ఆ కలలకు కాలవ్యవధి లేదు. కలలోని స్థలానికి కొలతలేదు.

జీవం వణుకుతున్న పెదవుల మీద నీవు నిశ్శబ్ద శబ్దంగా నిలిచినప్పుడు నేనూ అక్కడే, మరొక నిశ్శబ్ద శబ్దంగా నిలిచి ఉన్నాను. జీవం మనలను పలికింది. మనం

# దేవుని పిచ్చి

ఒకానొకప్పుడు ఎడారినుంచి షారియా మహానగరానికి ఒక మనిషి వచ్చాడు. అతను కలలు గనే మనిషి. అతనితో వేసుకున్న దుస్తులు, చేతికర్ర తప్ప మరొకటేమీ లేదు.

ఇక మేము దారులగుండా నడుస్తూ ఉండగా అతను ఆలయాలు, బురుజులు, భవనాలవేపు ఆశ్చర్యంగా నోరప్పగించి చూస్తున్నాడు. మరి షారియా నగరం అంటే అంతులని అందానికి చోటు. అతను అప్పుడప్పుడు పక్కగా వెళ్లేవారితే మాట్లాడాడు. నగరం గురించి ప్రశ్నలు అడిగాడు. కానీ వారెవరికీ ఇతని భాష అర్థంకాలేదు. ఇతనికీ వాళ్ల భాష తెలియదు.

మధ్యాహ్నం సమయాన అతను ఒక పెద్ద సత్రం ముందు ఆగాడు. అది పసుపు రంగు పాలరాతితో కట్టిఉంది. ప్రజలు లోపలికి వెళుతున్నారు. బయటకు వస్తున్నారు. అడ్డు అన్నది లేదు.

'ఇది తప్పక గుడి అయి ఉంటుంది' తనకు తానే అనుకున్నాడతను. తానూ లోపలికి వెళ్లాడు. కానీ అతనికక్కడ ఆశ్చర్యం కలిగించింది ఏమంటే, తాను ఒకు పెద్ద హాలులో నిలబడి ఉన్నాడు. ఆ గొప్ప హాలులో చాలామంది ఆడా, మగ వారు బల్లల దగ్గర కూచున్నారు. వాళ్లంతా తింటున్నారు. తాగుతున్నారు. సంగీతకారులను వింటున్నారు.

# ప్రేమ

నక్క, ఎలుక గురించి వారు
ఒకే కాలువలో నీళ్లు తాగుతాయంటారు
అక్కడే సింహంకూడా తాగుతుందంటారు...

గద్ద, డేగ గురించి వారు
ఒకే శరీరాన్ని పొడుస్తాయంటారు
ఇక రెండూ కలిసి ప్రశాంతంగా
చచ్చినదేహం తింటాయంటారు...

ఓ ప్రేమా, నీ ప్రభుతగల చేతులు
నా కోరికలను నిలబెట్టేశాయి
నా ఆకలిని, నా దప్పిని పెంచి
నా గౌరవం ఇక నా గర్వంగా చేశాయి
మరి నాలోని బలాన్ని, నా స్థిరతను కలిసి
రొట్టె తినేట్టు లేక వైన్ తాగేట్టు
నా బలంలేని మనసులో కోరిక పుట్టకుండా చెయ్యి
నన్ను ఆకలితో చావనీ...

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kahlil+Gibran+Rachanalu**

* * *